ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ:13.7.2025 సమయం:07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. వికసిత్ భారత్ నిర్మాణంలో యువతను ముఖ్య పాత్రదారులుగా మార్చడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. ఆపరేషన్ సిందూర్‌లో మహిళా సైనికులు, పైలట్ల కీలక పాత్ర పోషించడాన్ని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు.
3. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈ రోజు నుంచి ఈ నెల 15 వరకు సింగపూర్, చైనా దేశాలలో పర్యటిస్తారు.
4. ఆల్ ఇంగ్లాండ్ క్లబ్‌లో జరిగిన వింబుల్డన్ టెన్నిస్ ఫైనల్ లో - పోలాండ్‌కు చెందిన ఇగా స్విటెక్ - మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకుంది.

----------------------

**REV. DAY PM-ROZGAR MELA**

వికసిత్ భారత్ నిర్మాణంలో యువతను ముఖ్య పాత్రదారులుగా మార్చడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని - ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈనాడు మన దేశానికి ప్రజాస్వామ్యం, ప్రజలు అనే రెండు బలాలు ఉన్నట్లు ప్రపంచం గుర్తించిందని నరేంద్ర మోదీ చెప్పారు. వివిధ ప్రభుత్వ శాఖలలో ఎంపికైన 51 వేల మంది అభ్యర్థులకు నియామక పత్రాలను మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అందజేశారు. కొత్తగా ఎంపికైన అభ్యర్థులందరిని ప్రధానమంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ… రోజ్ గార్ మేళా వల్ల లక్షలాది మంది యువత కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని, వారు దేశ నిర్మాణంలో ముఖ్య భూమిక పోషిస్తున్నారని అన్నారు.

------------- **బైట్ మోదీ** ----------

పీఎల్ఐ పథకం ద్వారా దేశ వ్యాప్తంగా 11 లక్షల ఉద్యోగాలు సృష్టించబడ్డాయని, దేశంలో ఎలక్ట్రానిక తయారీ రంగంలో 11 కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయని, రక్షణ తయారీ రంగంలో కొత్త రికార్డులు సృష్టిస్తోందని నరేంద్ర మోదీ అన్నారు.

------------- **బైట్ మోదీ** ----------

**NSD**

-------------------------

**RAJNATH SINGH-UP VISIT**

ఆపరేషన్ సిందూర్‌లో మహిళా సైనికులు, పైలట్ల కీలక పాత్ర పోషించడాన్ని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. లక్నో చౌక్‌లోని బడి కాళిజీ ఆలయ సముదాయంలో కొత్త బ్లాక్‌ను ప్రారంభించిన తర్వాత మాటాల్డుతూ మంత్రి.. ఆపరేషన్ సిందూర్ లో మహిళల భాగస్వామ్యంతో భారతదళాలు పాకిస్తాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయగలిగాయని చెప్పారు.

**S/B - రాజ్‌నాథ్ సింగ్**

ఈ సంవత్సరం కార్గిల్ యుద్ధం 26వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నామని రక్షణ మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా భారత మాత కోసం అత్యున్నత త్యాగం చేసిన కెప్టెన్ మనోజ్ పాండేతో సహా అందరిని మనం గుర్తుంచుకోవాలన్నారు. లక్నోలోని ఈ మహాకాళి ఆలయాన్ని మరింత దైవికంగా మార్చడానికి మనం సమిష్టి కృషి చేయాలని మంత్రి అన్నారు. ప్రభుత్వం ఈ దిశలో నిరంతరం పనిచేస్తోందని అన్నారు. కాశీ-విశ్వనాథ్ కారిడార్, మహాకాల్ కారిడార్, సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణం, అయోధ్యలో రాముడి ఆలయ నిర్మాణం ఈ మిషన్ ఫలితాలని మంత్రి చెప్పారు.

**NSD**

-------------------------

**HYDERABAD-SC CJI**

భారత న్యాయ వవస్థ విలక్షణమైన సవాళ్లు ఎదుర్కొంటుందని వాటికి పరిష్కారాలు అవసరమని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ చెప్పారు.

హైదరాబాద్ లోని నల్సార్ విశ్వవిద్యాలయం 22వ స్నాతకోత్సవంలో మాట్లాడుతూ ఆయన మన న్యాయ వ్యవస్థకు దిద్దుబాటు అవసరమైనప్పటికీ దేశ పౌరులు ఇందుకు సంబంధించిన సవాళ్లను దీటుగా ఎదుర్కొంటారని తనకు నమ్మకం ఉందని చెప్పారు. విచారణలో జాప్యాలు కొన్నిసార్లు దశాబ్దాల పాటు జరుగుతాయని, కొన్ని సందర్భాల్లో అనేక సంవత్సరాల పాటు జైల్లో గడిపిన వ్యక్తులు నిర్దోషులని తేలిన ఘటనలు కూడా ఉన్నాయని ఆయన అన్నారు. నల్సార్ విశ్వవిద్యాలయంలో పట్ట భద్రులైన వారు అధికారం, పదవులలో ఉన్న వారి కోసం కాక చిత్తశుద్ధి కల మార్గదర్శకులను ఎంచుకోవాలని ఆయన సూచించారు.

**DESK**

---------------------------

**BREAK**

ఆకాశావాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

-----------------------

## JAISHANKAR SINGAPORE CHINA

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈ రోజు నుంచి ఈ నెల 15 వరకు సింగపూర్, చైనా దేశాలలో పర్యటిస్తారు. సింగపూర్‌లో డాక్టర్ జైశంకర్ రెండు దేశాల మధ్య జరిగే సాధారణ చర్చలలో భాగంగా ఆ దేశ విదేశాంగ మంత్రిని కలుస్తారు. పర్యటన రెండవ దశలో విదేశాంగ మంత్రి చైనాలోని టియాంజిన్‌లో జరుగుతున్న SCO విదేశాంగ మంత్రుల మండలి సమావేశంలో పాల్గొంటారు. సమావేశం సందర్భంగా ఆయన ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహిస్తారు.

**NSD**

-------------------------

## ED FRAUD

రియల్ ఎస్టేట్ సంస్థ - పెరల్స్ ఆగ్రోటెక్ కార్పొరేషన్ లిమిటెడ్ - PACL దాని డైరెక్టర్లు, ప్రమోటర్లపై జరుగుతున్న దర్యాప్తుకు సంబంధించి ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ED 762 కోట్ల 47

లక్షల రూపాయల విలువైన స్థిరాస్తులను తాత్కాలికంగా జప్తు చేసింది. ఈ ఆస్తులు పంజాబ్, హర్యానా, ఢిల్లీ, మహారాష్ట్ర, ఆస్ట్రేలియాలో ఉన్నాయి. PACL దాని డైరెక్టర్లు పెద్ద ఎత్తున మోసపూరిత సామూహిక పెట్టుబడి పథకాలను నిర్వహించారని ఈడీ పేర్కొంది. దీని ద్వారా వారు పెట్టుబడిదారుల నుండి దాదాపు 48 వేల కోట్ల రూపాయలను సేకరించి దుర్వినియోగం చేశారని ED దర్యాప్తులో వెల్లడైంది.

**NSD**

**-------------------------**

**EVE. IMD WEATHER**

రానున్న 2 రోజుల్లో మధ్యప్రదేశ్, తూర్పు రాజస్థాన్‌లలో భారీ నుండి అతి భారీ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. సీనియర్ IMD శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ కె జెనామణి ఆకాశవాణి న్యూస్‌తో మాట్లాడుతూ.. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో రాబోయే 3, 4 రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. పశ్చిమ బెంగాల్, సిక్కిం, బీహార్, జార్ఖండ్ ఒడిశాతో సహా దేశంలోని తూర్పు ప్రాంతంలో రాబోయే రెండు రోజుల్లో ఇటువంటి పరిస్థితులే కొనసాగుతాయని అన్నారు.

**SB - Jenamani**

**NSD**

**-------------------------**

**WIMBLEDON TENNIS**

ఆల్ ఇంగ్లాండ్ క్లబ్‌లో జరిగిన వింబుల్డన్ టెన్నిస్ ఫైనల్ లో - పోలాండ్‌కు చెందిన ఇగా స్వియాటెక్, అమెరికాకు చెందిన అమండా అనిసిమోవాను 6-0, 6-0 తేడాతో ఓడించి తొలి మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకుంది. ఇదిలా ఉండగా వింబుల్డన్ పురుషుల డబుల్స్ లో బ్రిటిష్ కు చెందిన జూలియన్ క్యాష్, లాయిడ్ గ్లాస్‌పూల్ జంట, ఆస్ట్రేలియాకు చెందిన రింకీ హిజికాటా, నెదర్లాండ్‌కు చెందిన డేవిడ్ పెల్ జంటను ఓడించి టైటిల్ ను సాధించారు. 1936 తర్వాత పురుషుల డబుల్స్ టైటిల్‌ను గెలుచుకున్న మొదటి బ్రిటిష్ జంటగా నిలిచి 2025

వింబుల్డన్‌లో చరిత్ర సృష్టించారు. పాట్ హ్యూస్, రేమండ్ టకీ 89 సంవత్సరాల క్రితం పురుషుల డబుల్స్ టైటిల్‌ను గెలుచుకున్న చివరి బ్రిటిష్ జంట. ఈరోజు జరిగే పోరులో ప్రపంచ నంబర్ 1 ఇటలీకి చెందిన జానిక్ సిన్నర్ రెండవ సీడ్ రెండుసార్లు డిఫెండింగ్ ఛాంపియన్ అయిన స్పెయిన్‌కు చెందిన కార్లోస్ అల్కరాజ్‌తో తలపడనున్నారు. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటల 30 నిమిషాలకు ప్రారంభం అవుతుంది.

**NSD**

**-------------------------**

**TEST CRICKET**

ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్, భారత్ జట్ల మధ్య లార్డ్స్ లో జరుగుతున్న మూడో టెస్ట్ లో 3వ రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ లో వికెట్ నష్టపోకుండా 2 పరుగులు చేసింది. అంతకుముందు, భారత్ తన తొలి ఇన్నింగ్స్ లో 387 పరుగులకు ఆలౌట్ అయింది. భారత్ తరఫున కెఎల్ రాహుల్ సెంచరీ చేయగా, రిషబ్ పంత్ 74, రవీంద్ర జడేజా 72 పరుగులు చేశారు.

**NSD**

**-------------------------**

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం.. తిరిగి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

------------------------

**SANJIO::RZ** **EP-I**

**12.07.2025**

**RAJNATH SINGH-UP VISIT**

Union Defence Minister Rajnath Singh today lauded the vital role of women soldiers and pilots in Operation Sindoor. After inaugurating the new block in Badi Kali Ji Temple complex at Chowk in Lucknow, the Minister said that with participation of women in the operation Indian forces were able to destroy nine terror camps in Pakistan.

**S/B - RAJNATH SINGH**

The Defence Minister highlighted that this year the 26th anniversary of the Kargil War is being celebrated. On this occasion, we should remember all the brave men, including Captain Manoj Pandey, who made the supreme sacrifice for Mother India. He added that the name of the regiment of the Indian Army in which Captain Manoj Pandey served is Gurkha Rifles. He said the slogan of that regiment is Jai Mahakali, Ayo Gurkhali as Mahakali is the inspiration of bravery in the country.

The Union Defence Minister said that we should make collective efforts to make this Mahakali temple here in Lucknow even more grand and divine. He added that the government is continuously working in this direction. Kashi-Vishwanath Corridor, Mahakal Corridor, reconstruction of Somnath Temple, and construction of a grand temple of Lord Ram in Ayodhya are the results of this mission.

**<><><> OM AWASTHI/ LUCKNOW/ MAIL/ 2038**

**SHUKLA** **MP-II**
**13.07.2025**
**TEST CRICKET**

In Cricket, Hosts England will resume their second Innings play against India on Day 4 of the third Test of the Anderson-Tendulkar Trophy at Lord’s today. The match will start at 3:30 PM Indian Standard Time. England were 2 for no loss at stumps on day 3 yesterday. They now hold a 2-run lead.

Earlier, India were bundled out for 387 in their first innings, equaling England’s first innings total of 387. For visitors, KL Rahul scored a hundred, while Rishabh Pant and Ravindra Jadeja contributed 74 and 72 runs respectively. For England, Chris Woakes scalped 3 wickets for 84 runs, while Jofra Archer and Ben Stokes got two wickets apiece. India also set a new world record for the most sixes in an away Test series, hitting 36 so far surpassing the previous record of 32 set by the West Indies against India in 1974-75. Remarkably, this milestone comes just three matches into the five-Test series.

The five-match Test series is currently level at 1-1. <><>

**SANYUKTA/NET/0430**

**SHUKLA** **MP-I**